# నాయీ హృదయదౌర్బల్యమే...!

"చింతాడ"

ప్రియమామా !

అందుకో యీ అభాగ్యుడి కడసారి వందనాలు! అయ్యో ! యీ ఉరి బిగుసుకుపోతుందేమో ? తలచుకుంటే గుండె బద్దలవుతోంది! భరించటం కష్టము కదూ ! కాని తప్పదు ! కారణం ? నా హృది దౌర్బల్యం !!

మామా ! యెంతో ముద్దుముచ్చటలతో పెంచావు ! యింత విద్యావంతుడ్ని కావించావు ! నా యీ వుద్యోగానిక్, నా యీ అభివృద్ధికి నువ్వే కారణం ! నా కృతజ్ఞతాభివందనాలు ! నా తల్లిదండ్రుల కన్నా నీయందు గౌరవం—అభిమానం ! కారణం నువ్వు నాయందు చూపిన వాత్సల్యం !...

సుమ, నేను వొకచోట పెరిగాం చిన్నప్పటి నుంచి. ఆవచ్చీరాని మాటలకాలంనుంచి 'బావా !' అంటూ ఆముద్దునోటితో పిలుస్తుంటే యెవో వూహాలు దొర్లేయి యీ హృదిలో ! అంతులేని ఆలోచనలు కలిగేవి !!

'సుమ యీడుకువచ్చింది. అత్తయ్య యింటికి రాగానే 'సుమా ! బావవచ్చాడు- యిక మీఆయన-నీయిష్టం !' నవ్వుతూ అనే మాటలకు సుమ ముఖం సిగ్గుతో నిండిపోయేది...'బావా!' ఆ కొంటిచూపులు —ఆ వినయం—అబ్బా ! మర్చిపోలేను !! అయ్యో ! నా సుమ ! మరదలు సుమను మరువజాలను !

అమ్మ నాన్న వాళ్లు—నువ్వు కూడా—నా పెండ్లివిషయం హెచ్చరించారు—'యేమి తొందర' అంటూ కాలంగడిపేవాడ్ని. ఎందుకంటే యీ సంసారగొంపిలో అంతత్వరలో పడటం యిష్టంలేక ! ...అంతకుతప్పితే యింకోకారణం లేదు అంతవరకు !

*   *   *

మామా ! నాలో కలిగిన మార్పు యేమని చెప్పను ఆనాటినుంచి, 'పెంచి పెద్దవాడ్ని చేసాను-సుమను తప్పక పెండ్లిజేసుకుంటా వనుకున్నావు' అవును ! నువ్వేకాదు... నాన అమ్మవాళ్లూ గూడా అట్లాగే ఆశించారు ! కాని నా హృదిలో కలిగిన చలనం... నా దౌర్బల్యం ! అబ్బ ! అంతా చెబుతాను విను మామా ! 'ఋ'—

ఆనాడు రెండు నెలల క్రితం సంగతి ! యింటి నుంచి ఎక్స్‌ప్రెస్సులో వస్తున్నాను మదరాసు. ఆ ప్రయాణం తలచుకుంటే భయంవేస్తుంది. అబ్బా ! యెంతవత్తిడి ! అందురూ పాపం ! మిలిటరీ దౌర్జన్యంతో-అధికారంతో గజగజలాడుతూ వొకమూల వొదిగి బెత్తెడు స్థలములో వున్న యీ ప్రయాణీకులు! ...అల్లాగే వోమూల నిలబడ్డాను. గూడూరులో బండిఆగింది ! కొస్త కాఫీ త్రాగుదామనుకున్నాను. క్రిందకిదిగితే యిక చోటుకు ఆశలు వదులుకోవాలసి వస్తుందేమో నని భయంతో అట్లాగే నిలబడ్డాను.

సుమను గురించి ఆలోచిస్తున్నా, వచ్చే నెల నాకు సుమ నిచ్చి పెండ్లిచేస్తారు కదూ! సెలవుకొరకు యిప్పటినుంచే ప్రయత్నంచేయాలి! సుమను యిన్నాళ్లు నుంచి ప్రేమిస్తున్నానా ? ప్రేమయా ! ఆదరమా.! యేమిటో బుర్ర వేడెక్కుతోందిగాని వొక నిశ్చ

యానికి రాలేకపోయాను. అవకాశం గూడా కనబడటంలేదు ! కారణం ?

అవును. సుమ నాసొత్తు వచ్చేనెల నుంచి; నా చెప్పుచేతల్లో వుంటుందికదూ! నేను యెప్పుడు కలలో గూడా సుమ నా సొత్తు అనుకోలేదు...కాని పరిస్థితులు అలా చేస్తున్నాయి !

*　　*　　*

'రావ్ !' అని వొక చిరపరిచితమైన ధ్వని. కిటికిలోంచి తొంగిచూచాను. గోపి. యిక తప్పదు. దిగాను, కాఫీ త్రాగుతున్నాం. గోపి వొక పూట వుండి పోరాంటూ బలవంతంచేసాడు. నేను మౌనం వహించాను. ఇంతలో గార్డు వీలవేయటం—పచ్చజెండా జూపటం—బండి కదలటం వొక్కసారిగా జరిగిపోయాయి. కట్టుగుడ్డలతప్ప యితరత్రా నా సామానులు లేకపోబట్టి—ఆ చింత లేకుండాపోయింది !

గోపి—నేను వాళ్లయింటికి వెళ్ళాం. వాడు నేను క్లాసుమేట్సుము. వాడు బి. యల్. చదువుతున్నాడు. నేను వుద్యోగములో జేరాను .క్రితం సంవత్సరమే ! మేమిరువురు యేకోదరులంగా వుంటాము—అంటే చాలుకదూ!...యింటికిజేరాము...

'శ్యామూ ! రావు వచ్చాడు—టీ తిసుకురా!' అన్నాడు గోపి. వో పావుగంటకు శ్యాము టీతో హాజరయ్యింది. చిన్నప్పుడు యెంతో చనువుతో నాదగ్గరకొచ్చి పాఠాలు చెప్పించుకొనేది! ఎంతలో యెంతమార్పు ! చూచి కూడా 3, 4 యేళ్లు అయింది. అప్పుడు ఘోర్తుఫారం చదువుతుండేది. యిప్పుడో ! యింటర్మీడియటు ! వినయం ! నాజూకు ! ఛలోక్తి ! అన్నీ బాగా నేవున్నాయి ! అందులో అందమయిన ముఖం—!

ఎదో బాతాఖానిలో కాలం గడుపుతున్నాం ముగ్గురుం. తరువాత గోపి చెప్పాడు శ్యామును గురించి వొంటరిగా ! రెండేళ్లక్రితం శ్యాముకు వివాహం అయిందని—పెండ్లిఅయిన మూడో మాసంలో విషజ్వరంతో భర్త పోయాడని—అసలు వాళ్ళకు సంబంధంలేదని—...చెల్లెలి అభాగ్యదశను గురించి చెప్పి చాలా దుఃఖించాడు !

మరల సోదరిని సుమంగళిగా చేయాలని తన ముఖ్యవుద్దేశమని—కాని శ్యాము డాక్టరు కోర్సు చదివి—తన జీవితమంతా మానవసేవకు వినియోగించాలని—వారిరువురికి జరిగే వాదోపవాదాలు చెప్పి చాలా వాపోయాడు గోపి !

*　　*　　*

ఆసాయంత్రం షికారుకు వెళ్లాం. గోపి యెదో అత్యవసరమైన పనివుందని—పొద్దు పోయి వస్తాను, నువ్వుపద అని చెప్పి యెక్కడికో వెళ్లాడు. రాత్రి 8 గంటలకు నేను కొంపకి జేరాను.


## సుధాచంద్రిక

అన్ని శగలను ఒక్కరోజులో పోగొట్టును. శగ, మూత్రనాళమందలి మంట, చురుకు తగ్గించును. గనేరియా క్రిములను ఎంతకాలము నుండియున్నను సంహరించి వ్యాధిని మొదలంట నివారించును.

## చంద్ర

స్త్రీల ఋతుశూల, ఋతుబద్ధము, ఎరుపు, తెలుపు కుసుమలు, రజోదోషములను పోగొట్టి, ఆరోగ్యజీవనము నిచ్చును.

చంద్ర :—గర్భాశయరోగ నివారిణి.

అన్నిచోట్ల దొరకును.

## క్షీరసముద్రం ఫార్మసీ,

రాజమండ్రి.

'అన్నయ్యా! రాత్రికి రాడట. యిప్పుడే కబురుచేసాడు. మీరు స్నానానికి లేవండి! అని చెప్పుతోంటే—నా హృదయమంతా ఆలోచనతరంగాలలో మునిగి తేలుతోంది...కొంతసేపటికి తేరుకొని—స్నానంకావించి భోజనంకూడా పూర్తి చేసాను. గదిలో కూర్చుని సిగరెట్టుకాలుస్తూ తీరని ఆలోచనలతో—చిన్న చిన్న మేఘములను సృష్టించుతూ యింటివాసాలను లెక్కించుతున్నా! తమల పాకులు బల్లమీద పెడుతూ 'సుమ బాగుందా! యెంత మంది పిల్లలు!' అంటూ నవ్వుతుంది! గతుక్కుమంది హృదయం! యెందుకూ?—'యింకా వివాహం కాలేదు'—'సుమ బాగానేవుంది' అని చెపుతూ ఆమె కళ్ళవంక చూచాను. ఆమె సిగ్గుపడుతోంది! ఆహా! ఆ కళ్ళు! ఆ నవ్వు!! నా హృదయంలో హత్తుకుపోయాయి!! [illegible] పోయాయి! [illegible]...

'పార్సిల్సు' కావు కనబడేయి ఆ కళ్ళు! ఆ నవ్వు చెవుల్లో గింగురుమంటూండేది. 'సుమ అమాయకత్వం!'—నా హృదినుండి తొలగిపోయాయి. 'అభాగ్యురాలు! కాదు—కాదు—అబ్బా! తలచుకుంటే భయంగావుంది!...' ఆ కళ్ళు—ఆ నవ్వు! నన్ను ఆక్రమించుకున్నాయి!...మరి యెవ్వరికి నా హృదిలో తావులేదు!...ముమ్మాటికి!...

సుమను అన్యాయంచేయటమా? పెంచి పెద్దవాణ్ని చేసినా యీ అభివృద్ధికి కారకుడైన మామ మాటను త్రోసిరాజనటమా? యేంచేయను? యెంత బాధపడేవాడిని...నా హృదయమింత దౌర్బల్యమా? ...ఆ నిముసంవరకు సుమ! యిప్పుడో—చిరునవ్వుతో—ఆ ప్రకాశవంతమైన నయినాలతో—శ్యాము నన్ను ఆక్రమించుకుంది. యిక సుమకు తావు లేదు!!

* * *

గోపికి జాబువ్రాసాను శ్యామును నేను చేసుకుంటానని. గోపివద్దనుంచి జవాబులేదు. మనస్సు పరిపరివిధాల పోతోంది. నిద్రాహారమంటే సెలవు దొరకలేదు. యిటు యీ బానిసత్వం—యిటు యీ హృదయపోరాటం నన్ను పిచ్చివాణ్నిగా చేస్తున్నాయి! ప్రతిరాత్రి కమ్మని తలంపులతో—తీరని బాధను—కాదు యమయాతన పొందేవాణ్ని... కొన్నాళ్ళు దొర్లిపోయాయి...

నాడే జాబువచ్చింది నీదగ్గరనుంచి, ముహూర్తం యింకో పదిరోజులలో నిశ్చయించారనిన్నీ—సెలవుపెట్టి రమ్మనమని వ్రాశావు! అవును! నీకేం తెలుసు! పాపం! నా యీ అవస్థ!...నీ జాబును ఆలోచనలో మునిగి తేలుతున్నాను.

'సుమ! శ్యాము!' సుమ-అమాయకత్వం తలచుకుంటే మనస్సు ద్రవిస్తుంది. తలచుకుంటే! శ్యాము అభాగ్యజీవితం! చిన్నతనంలోనే యింత తీరని


## చేతిపనుల వర్తక రహస్య బోధిని

సబ్బులు, సెంటులు, పరిమళ తైలములు, బాణసంచ, అత్తరు, పన్నీరు, పప్పరమెంట్లు, మందులు మొదలగునవి సులభముగా తయారుచేయు పరిశ్రమలు 500 గలవు. ధర 1 రూపాయి, పోష్టుఖర్చులు 5 అణాలు.

### కుట్టుపని స్వబోధిని

కోట్లు, ట్రౌజర్లు, షర్టులు, జాకెట్లు కత్తిరించి కుట్టు క్రొత్తపద్ధతులు డ్రాయింగులలో గలదు. స్త్రీలు, పురుషులు, బాలికలు యీగ్రంథముచూచి సులభముగా నభ్యసించతగినది. ప్రతి దర్జీవారికిని ముఖ్యముగా చేతిలో వుండవలసిన పుస్తకము. ధర అ. 10.

**మహారాజ పుస్తకశాల,**

12, అరుణాచల మొదలివీధి, 18, బీటు, మద్రాసు.

బాధతో యావజ్జీవితం గడపటం అనే విషయం తలచుకుంటే గుండెబ్రద్దలవుతుంది...!! సుమ నన్ను ప్రేమిస్తోంది. మరి నేనో? శ్యామును ప్రేమిస్తున్నాను. ఆ నవ్వు ఆ నింతసొగసునిచ్చే ఆ కండ్లు—నాముందు తాండవిస్తున్నాయి. మర్చిపోలేను శ్యామును! క్షమించవు మామా! నీ ఆశలు—సుమ గాలిమేడలు—! కాలితో తన్నుతున్నాకదూ! 'క్ష'...

* * *

నాడే గూడూరు నుండి జాబువచ్చింది... ఆదుర్దాతో చింపిచూచాను.

'రావుజీ! నమస్తే! సోదరునికి మీరు వ్రాసిన జాబు చూచాను. ఈ అభాగ్యురాలి జీవితం పునరుద్ధరించటానికి చేయూత యివ్వటమేకాక—మీరే నడుము గట్టుకొని ముందుకొచ్చారు. మీ యీ ఉదారస్వభావానికి—మీ నడవడికి నా కృతజ్ఞతాభివందనాలు! కాని చూచారు—సుమను గురించి అన్నాసోదరునివల్ల తెలుసుకొన్నాను. సోదరుడు జవాబు యివ్వలేని కారణం మీరూహించుకొంటారు గదూ! 'క్ష'...

మిమ్మలని ప్రేమించి—మిమ్మలనే నమ్ముకొన్న వొక అసహాయత నుద్ధరించండి. వివాహమునొల్లని—యిష్టపడని కొంతకొరకు మీరు ప్రయత్నించటమనేది మీబోట్ల తలవరానిపని. నా జీవితమంతా మానవసేవలో గడపదలచుకొన్నాను. నన్నీ సంసారకూపంలోకి మరల త్రోయజూడకండి! ఆవిధి విలాసమేమో! నాకీ వైదవ్యం ప్రాప్తించింది! నా భర్త నన్ను భౌతికంగా వదలినా మానసికంగా నన్ను వొక్క నిముషమైనా వీడియుండలేదు. నా ఆశయం వొక్కటే! యెట్టి వొడుదుడుకులు లేకుండా నెమ్మదిగా జీవితమంతయు మానవసేవలో నిమగ్నురాలి నవుదామని!...

నన్ను మర్చిపో! సోదరా! నిన్ను నమ్మిన సుమను నిరాకరించకు. ఆ అమాయకహృదయానికి ద్రోహం తలపకు. నీ యీ సోదరి 'శ్యాము'—కోరిక తీర్చవూ? క్షమించు! నీ శ్యాము"

* * *

శ్యామును మర్చిపోదామనుకున్నాను. కాని నా హృదయదౌర్బల్యం! శ్యామును మర్చిపోలేకుండా చేస్తోంది! ముహూర్తం దగ్గరలోనేవుంది. తలచుకొంటే భయం!

మళ్ళీ వ్రాశాను శ్యాముకు, తనను నిరాకరిస్తే నా జీవితం అధోగతి పాలవుతుందని—దయ తలచమని ఆదరించమని! నా హృదయం దౌర్బల్యం!... తన విచారాన్ని తెలియపరిచింది నా హృదయదౌర్బల్యానికి! చాలా చింతించిందట నా యీ స్థితికి! క్షమించమని—తనను తన ఆశయాలనుండి దూరం చేయుటానికి ప్రయత్నించవద్దని, యిక ఎప్పుడు తనను అట్లా భయపెట్టవద్దని సుమనుద్ధరించమని—బ్రతిమాలుతూ వ్రాసింది!!

అబ్బా! శ్యామును తొలగించి సుమకు హృదయంలో తావుయిద్దామని యెంతో ప్రయత్నించాను. హృదయం సుమకు తావులేదంటూ యెదురు తిరుగుతోంది! శ్యాము నన్ను తిరస్కరించింది! హృదయం యెడారిగా తయారయ్యింది! త్రాగుడు అలవాటయ్యింది! యీ ప్రపంచం! యెంతఆశ్చర్యం! వలచిన కాంతను వీడనాడటానికి సిద్ధుణ్ణి. నే కోరిన కాంత నన్ను ప్రేమించలేదు! నాహృదయం మోటుబారింది!...అందులో ముహూర్తం దగ్గరకొస్తుంది... సుమను నాకంటగడుతారు మీరు! హృదయములో తావులేని సుమతో నా జీవితం దొర్లించలేను! మోటుబారిన హృదయంతో జీవితం దుర్లభం! నా యీ హృదయదౌర్బల్యానికి నన్ను క్షమించవు మామా! యిక యీ జీవితానికి కడసారిమాటలు—మామా! క్ష...! సుమకు నాఆశీస్సులు—! ఉరి వ్రేలాడుతూవుంది!!

నీ అభాగ్యుడు

రావ్.